K 010

DISTRICT COMMON EXAMINATION BOARD

ప్రీ ఫైనల్ పరీక్షలు - మార్చి - 2015

సాంఘీకశాస్త్రం - పేపర్ - 1

(తెలుగు మీడియం)

పార్ట్ - ఎ

తరగతి : 10వ (మార్కులు : 35) సమయం : 2 గం॥

SECTION – I (Marks : 10)

సూచనలు : 1) ప్రతి గ్రూపు నుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

Group – A

1. గంగా సింధూ మైదానంలో జనసాంద్రత అధికంగా ఉండడానికి గల కారణాలు తెల్పుము.
2. "పట్టణీకరణ పెరగడమంటే ప్రజల అవకాశాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాలు పెరగడం వంటి ఒక్కటే కాదు. దానివల్ల ఎన్నో సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి". పట్టణ ప్రజల జీవన పరిస్థితులపై నీ అభిప్రాయం ఏమిటి ?
3. క్రింది పాఠ్యాంశాన్ని చదివి, ప్రశ్నకు జవాబు వ్రాయండి.

   ఒక ప్రాంతంలో ఒక నిర్దిష్ట సమయంలోని వాతావరణ పరిస్థితులను "వాతావరణం (వెదర్)" అంటారు. ఒక విశాల ప్రాంతంలో కొన్ని సంవత్సరాలపాటు ఒక క్రమాన్ని కనబరచే వాతావరణ పరిస్థితులను "శీతోష్ణస్థితి" అంటారు. సాధారణ పరిస్థితుల ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజిస్తారు.

   ప్రశ్న : భారతదేశంలో అన్ని ప్రాంతాలలో శీతోష్ణస్థితి ఒకే విధంగా ఉంటుందా ? కారణాలు ఊహించండి.
4. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి ?

Group – B

5. భారతదేశ ప్రజలు వాణిజ్య సరళీకరణ వల్ల ఏ విధంగా లాభపడ్డారు ?
6. బహుళజాతి కంపెనీలన్నీ దాదాపుగా అమెరికా, జపాన్, ఐరోపా దేశాలకు చెందినవే. కారణాలు ఊహించండి.
7. మీ దగ్గరలోని చౌకధరల దుకాణానికి వెళ్ళి దాని పనితీరుని తెల్పుతూ వ్యాసం రాయండి.
8. స్థానిక జీవనానికి, జీవనోపాధులకు పరిసరాలతో జీవనం చాలా ముఖ్యమైనది. దీనిని అభినందిస్తూ రాయుము.

[Turn Over

SECTION – II (Marks : 4)

సూచనలు : 1) క్రింది ప్రశ్నలలో నాలుగింటికి ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.
2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

9. భారతదేశ ద్వీపకల్పం అన్న పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తారు ?
10. వలస కుటుంబాలలోని అధికశాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు. కారణాలు వివరించండి.
11. మీ ప్రాంతంలో కాలానుగుణ వలసలను వివరింపుము.
12. సేవారంగం వాటా పెరుగుతున్నప్పటికీ వ్యవసాయమే ప్రధాన ఉపాధిరంగంగా ఉండడానికి కారణమేమిటి ?
13. బహుళ పంటల సాగు ఏ విధంగా ఆర్థికంగా మేలని మీరు భావిస్తున్నారు ?
14. వైవిధ్యీకరణ వ్యవసాయం అవసరం అని నీవు భావిస్తున్నావా ?

SECTION – III (Marks : 16)

సూచనలు : 1) ప్రతి విభాగము నుండి రెండేసి ప్రశ్నల చొప్పున నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.
2) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

Group – A

15. పర్వతాలు, పీఠభూములు, ఎడారులలో నివసించే ప్రజల జీవన స్థాయి మైదానాలలో నివసించే ప్రజల జీవన స్థాయి కన్నా తక్కువగా ఉంటుంది. దీనితో నీవు ఏకీభవిస్తావా ?
16. దిగువ ఇవ్వబడిన క్లైమోగ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు తగిన సమాధానములిమ్ము.



సగటు గరిష్ట ఉష్ణోగ్రత (°C)
సగటు కనిష్ట ఉష్ణోగ్రత (°C)
సగటు వర్షపాతం (mm.)

[Contd. .. 3rd

i) ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది ?

ii) ఏ నెలల్లో అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి ?

iii) జూన్, అక్టోబర్‌ల మధ్య గరిష్ఠ వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది ?

iv) మార్చి, మే నెలల మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు ఉంటుంది ?

v) ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పులకు కారణమయ్యే భౌగోళిక అంశాలను పేర్కొనండి.

17. అంతర్గత వలసలు, అంతర్జాతీయ వలసలు మధ్యగల పోలికలు, తేడాలు పేర్కొనుము.

18. భూగోళం వేడెక్కడానికి మానవుడు కూడా కారణము. వివరించుము.

Group – B

19. 70 సం॥ స్వాతంత్ర్య కాలంలో భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉంది. భారతదేశ అభివృద్ధికి ఏవైనా సూచనలు చేయగలరా ? ఆలోచించండి.

20. దిగువ పట్టికలో భారతదేశంలోని పరిశ్రమలవారీగా కార్మికుల వివరాలు 2009-10 సం॥నికి ఇవ్వబడ్డాయి. వాటిని పరిశీలించి ప్రశ్నలకు జవాబులిమ్ము.

రంగం	నివాసస్థానం		స్త్రీ పురుషులు		మొత్తం కార్మికులు
	గ్రామీణ	పట్టణ	పురుషులు	స్త్రీలు	
వ్యవసాయ రంగం	68	08	47	69	53
పారిశ్రామిక రంగం	17	34	34	16	22
సేవల రంగం	15	58	19	15	25
మొత్తం	100	100	100	100	100

1. పట్టణ ప్రాంతంలో సేవల రంగంలో పనిచేసే కార్మికుల శాతం ఎంత ?
2. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయరంగంలో గల కార్మికుల శాతం ఎంత ?
3. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న స్త్రీల శాతం ఎంత ?
4. ఏ రంగంలో పురుషులు అతి తక్కువ శాతం పనిచేస్తున్నారు ?
5. ఏ రంగంలో స్త్రీలు ఎక్కువ శాతం పనిచేస్తున్నారు ?

[Turn Over

21. హిమాచల్‌ప్రదేశ్‌లోని పాఠశాల విద్యా విప్లవం లాంటిది మీ ప్రాంతంలో ఏమైనా జరిగిందా? వివరించండి.

22. మీ గ్రామంలో సాగునీటి వనరుల గురించిన సమాచారాన్ని సేకరించి వ్రాయండి.

SECTION - IV (Marks : 5)

సూచనలు : 1) ఏదేని ఒక ప్రశ్నకు జవాబునిమ్ము.
2) ఈ ప్రశ్నకు ఐదు మార్కులు.

23. ఎ) భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించుము.

1. హిమాలయాలు
2. పశ్చిమ కనుమలు
3. సింధూనది
4. అనైముడి
5. ఇందిరాపాయింట్

(లేదా)

బి) ప్రపంచ పటములో క్రింది దేశాలను గుర్తించుము.

1. అమెరికా
2. మెక్సికో
3. స్పెయిన్
4. చైనా
5. ఇండియా

Regd. No. [ ] **K 010 (A)** Marks : [ ]

DISTRICT COMMON EXAMINATION BOARD

ప్రీ ఫైనల్ పరీక్షలు - మార్చి - 2015

సాంఘీకశాస్త్రం - పేపర్ - 1

పార్ట్ - బి

తరగతి : 10వ (మార్కులు : 15) **సమయం : $\frac{1}{2}$ గం॥**

I. ఈ క్రింది ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానాలు ఇవ్వబడినవి. వాటిలో సరియైన సమాధానమును సూచించు అక్షరమును ఎదురుగానున్న బ్రాకెట్టునందు గుర్తించుము. $20 \times \frac{1}{2} = 10$

1. థార్ ఎడారిలో గల ఒకే ఒక నది _____ [ ]
   A) లూని B) నర్మద
   C) కావేరి D) ఏదీకాదు
2. భారతదేశం ఆసియా ఖండంలో ఈ భాగాన ఉంది [ ]
   A) పడమర B) ఉత్తర
   C) దక్షిణం D) తూర్పు
3. ఈ క్రింది వాటిలో హరిత గృహ వాయువు ఏది ? [ ]
   A) కార్బన్ డై ఆక్సైడ్ B) ఆక్సిజన్
   C) మీథేన్ D) కార్బన్ మోనాక్సైడ్
4. భారతదేశంలోని అసంఘటిత రంగ కార్మికుల శాతం [ ]
   A) 80% B) 65%
   C) 83% D) 92%
5. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఇచ్చట కలదు [ ]
   A) హైదరాబాద్ B) చెన్నై
   C) విజయవాడ D) ఢిల్లీ
6. భారతదేశ వైశాల్యం _____ [ ]
   A) 32.8 లక్షల చదరపు కిలోమీటర్లు
   B) 32.7 లక్షల చదరపు కిలోమీటర్లు
   C) 33.8 లక్షల చదరపు కిలోమీటర్లు
   D) 33.9 లక్షల చదరపు కిలోమీటర్లు

[Turn Over

7. జనసాంద్రత అనగా _____ [ ]

A) నిర్దిష్ట కాలంలో పెరిగిన జనాభా

B) జనాభా పెరుగుదల శాతం

C) చదరపు మీటరులో నివసించే జనాభా

D) ఒక చ.కి.లో నివసించే జనాభా

8. భారతదేశంలో మొదట జనగణన జరిగిన సంవత్సరము _____ [ ]

A) 1863 B) 1872

C) 1861 D) 1849

9. భారత రాష్ట్రాలలో పురుషుల కన్నా స్త్రీలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం _____ [ ]

A) హర్యానా B) కేరళ

C) ఆంధ్రప్రదేశ్ D) పంజాబ్

10. ఈ క్రింది వాటిలో ఉత్పత్తి కారకం కానిది _____ [ ]

A) భూమి B) శ్రమ

C) రవాణా సౌకర్యాలు D) మూలధనం

11. 1943 - 45 సంవత్సరాల మధ్య తీవ్రమైన కరువు సంభవించిన ప్రాంతం [ ]

A) పంజాబ్ B) గుజరాత్

C) కేరళ D) బెంగాల్

12. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం _____ [ ]

A) భారతదేశం B) రష్యా

C) అమెరికా D) చైనా

13. ఆల్‌మట్టి డ్యామ్ ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించిన వివాదం _____ [ ]

A) ఆంధ్రప్రదేశ్ - కర్నాటక

B) కర్నాటక - మహారాష్ట్ర

C) ఆంధ్రప్రదేశ్ - తమిళనాడు

D) మహారాష్ట్ర - గుజరాత్

[Contd. .. 3rd

14. చిప్కో అనగా _____ [ ]

A) చెట్లను నరకడం
B) చెట్లను పెంచడం
C) చెట్లను హత్తుకోవడం
D) ఇవన్నీ

15. "సైలెంట్ స్ప్రింగ్" పుస్తక రచయిత _____ [ ]

A) రాచెల్ కార్సన్
B) థామస్ హాబ్స్
C) గోర్కి
D) జాన్‌లాక్

16. W.T.O. అనగా _____ [ ]

A) వరల్డ్ టొబాకో ఆర్గనైజేషన్
B) వరల్డ్ ట్రావెల్ ఆర్గనైజేషన్
C) వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్
D) వెల్త్ ట్యాక్స్ ఆర్గనైజేషన్

17. బావా మహాలియా ఈ రాష్ట్రానికి చెందినవారు _____ [ ]

A) ఆంధ్రప్రదేశ్
B) మధ్యప్రదేశ్
C) అరుణాచల్ ప్రదేశ్
D) హిమాచలప్రదేశ్

18. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం తయారైన సంవత్సరము _____ [ ]

A) 2002 B) 2003 C) 2004 D) 2005

19. గనుల నిర్వహణ ఏ రంగానికి చెందినది ? _____ [ ]

A) ప్రాథమిక రంగం
B) ద్వితీయ రంగం
C) తృతీయ రంగం
D) A మరియు B

20. 'ప్రపంచీకరణ' అన్నది ఏ శతాబ్దపు చివరి పరిణామం ? _____ [ ]

A) 19వ శతాబ్దం
B) 20వ శతాబ్దం
C) 18వ శతాబ్దం
D) A & B

II. ఈ క్రింది ఖాళీలను పూరించుము. **$5 \times \frac{1}{2} = 2\frac{1}{2}$**

21. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని _____ అంటారు.

22. I.B.R.D. ని విస్తరించగా _____

23. లక్షదీవులు _____ చేత నిర్మితమైనాయి.

24. విమానాశ్రయ నగరాలను _____ అని కూడా అంటారు.

25. స్థిర పెట్టుబడిని _____ అని కూడా అంటారు.

III. ఈ క్రింది వానిని జతపరచుము. $5 \times \frac{1}{2} = 2\frac{1}{2}$

Group - A		Group - B
26. ధారవి	[ ]	A) ఎదుగుదల
27. ప్రోటీన్లు	[ ]	B) శ్రామికుల వలస
28. 19వ శతాబ్దం	[ ]	C) జనవరి
29. టీచరు	[ ]	D) మే
30. చల్లగా ఉండే నెల	[ ]	E) వ్యవస్థీకృత రంగం
		F) ముంబాయిలో మురికి వాడ
		G) అవ్యవస్థీకృత రంగం